సాక్షి
బాపట్ల
శనివారం | 13 | ఏప్రిల్ | 2024



ఇంటర్‌లో బాలికలదే పైచేయి



- జూనియర్ ఇంటర్‌లో 61 శాతం ఉత్తీర్ణత
- సీనియర్ ఇంటర్‌లో 71 శాతం

బాపట్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. జిల్లాలో మొదటి సంవత్సరంలో మొత్తం 8230 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 5010 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతలో జిల్లా 61 శాతం సాధించింది. సీనియర్ ఇంటర్‌లో జిల్లాలో మొత్తం 7995 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 5709 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతలో జిల్లా 71 శాతం సాధించింది.

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మేమంతా సిద్ధం రోడ్ షోకు భారీగా తరలివచ్చిన జనసందోహంలో ఓ భాగం

అభాగ్యులకు అండగా నిలుస్తూ...

మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా తనకు సమస్యలు చెప్పడానికి వచ్చిన వారిని అక్కున చేర్చుకొని వారి బాధలు తెలుసుకున్నారు. వారికి భరోసా కల్పించి, సహాయానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన షేక్ మాబు సుభాని రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్యం కోసం రూ.20 లక్షల వరకు ఖర్చు అవుతుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరగా వారికి సమగ్ర వివరాలు తీసుకొని సమస్యలు పరిష్కారిస్తామని భరోసా ఇచ్చారు. వేజెండ్ల మండలం కొర్రపాడుకు చెందిన ముత్తు బాలస్వామి తనకు క్యాన్సర్ రావడంతో బతకడం కష్టమని డాక్టర్లు చెప్పారని, కానీ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.6 లక్షల విలువైన వైద్యం ప్రభుత్వం ఉచితంగా అందించి ప్రాణాలతో ఉన్నానని కృతజ్ఞతలు తెలిపారు.

నంబూరు వద్ద రాత్రి బస

మేమంతా సిద్ధం బహిరంగ సభ అనంతరం సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర తిరిగి ప్రారంభించి తక్కెళ్లపాడు బైపాస్, పెదకాకాని బైపాస్, వెంగళరావునగర్, నంబూరు క్రాస్‌ల మీదుగా యాత్ర సాగింది. తన కోసం వేచి ఉన్న అభిమానులకు అభివాదం చేస్తూ యాత్ర ముందుకు సాగింది. నంబూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస కేంద్రం వద్దకు రాత్రి 8.15 గంటలకు చేరుకోవడంతో మేమంతా సిద్ధం సభ 13వ రోజు యాత్ర విజయవంతంగా ముగిసింది.



బిడ్డ బాగున్నావా... వైఎస్ జగన్‌తో వృద్ధురాలు

మహా జనసముద్రం



ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య, ఎమ్మెల్యే అభ్యర్థులు విడదల రజని, మేకతోటి సుచరిత, అన్నాబత్తుని శివకుమార్, అంబటి మురళీకృష్ణ, నూరిఫాతిమా, మురుగుడు లావణ్య, బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు పులకించింది
ఆకాశం నుంచి వరుణుడు ఆశీర్వదించగా..
పండువెన్నెల జల్లులు ఆక్షింతలుగా..
అభిమానం 'తడిసి'ముద్దయింది
సంక్షేమ సారథి జగన్ రాక ఓ వేడుకైంది
ప్రతి అడుగు సంక్షేమం వైపు
ప్రతి మాట అభివృద్ధి తూట
ప్రతి వాగ్దానం శిఖర సమానం
ప్రతి చిరునవ్వు జనహృదయాలను హత్తుకుంది
ప్రతి దరహాసంలో ప్రజాకాంక్షే..
మహోజ్వల జనాకాంక్షే వైఎస్ జగన్
బాటగా బస్సు యాత్ర సాగింది.



హాయ్ మామ..చిన్నారి ఆనందం

- సీఎం వైఎస్ జగన్ మేమంతా సిద్ధం యాత్రకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో బ్రహ్మరథం
- గుంటూరులో బహిరంగ సభకు పోటెత్తిన జనసందోహం
- వర్షం కురిసినా లెక్కచేయని అభిమానం జనం
- ధూళిపాళ్ల నుంచి మొదలై నంబూరు వద్ద ముగిసిన బస్సు యాత్ర

సాక్షి, నరసరావుపేట: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా 13వ రోజు శుక్రవారం పల్నాడులో ముగించుకొని గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది. నగర శివారు ఏటుకూరు బైపాస్‌లో సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభకు పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు. సభకు ముందు పెద్ద వర్షం కురిసినా పార్టీ శ్రేణులు, ప్రజలు సభకు తరలివచ్చారు. జగనన్న ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన వచ్చింది. జిల్లాలో వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను పరిచయం చేసి వారిని ఆశీర్వదించమని, గెలిపించమని ప్రజలను కోరారు.

సత్తెనపల్లిలో ఘనస్వాగతం

పల్నాడు జిల్లా బస కేంద్రం ధూళిపాళ్ల నుంచి ఉదయం 10.15 గంటలకు యాత్ర మొదలైంది. అక్కడి వేచి ఉన్న వందలాది మంది అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. భాగ్యనగర్ కాలనీ, కంకణాలపల్లి అడ్డరోడ్డు, వెన్నాదేవి సెంటర్ల మీదుగా చెక్‌పోస్టు వద్దకు బస్సు చేరుకుంది. తమిళనాడు నుంచి 1980 ప్రాంతంలో వచ్చిన వలసకూలీలు జగన్ పాలన చాలా బాగుందని చెప్పారు. యాత్ర సత్తెనపల్లిలోని చెక్‌పోస్టు సెంటర్ వద్దకు చేరగానే అప్పటికే ఏర్పాటు చేసిన క్రేన్లతో భారీ గజమాలలు రెండువైపులా తోరణంలా ఉంచి వైఎస్ జగన్‌కు ఘనస్వాగతం పలికారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి, డీజే మోతలతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. చెక్‌పోస్టు వద్ద బస్సు టాప్‌పైకి ఎక్కి సీఎం అభివాదం చేశారు. పట్టణంలో న్యాయవాదులు, విద్యాదీవెన, వసతి దీవెన పొందుతున్న విద్యార్థులు, పింఛన్ లబ్ధిదారులు జననేతను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఆటో నగర్ వద్దకు కొమెరపూడి వద్ద నుంచి వచ్చిన ఆగేసమ్మ(66) పింఛన్ పంపిణీ గత ప్రభుత్వంలో ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో చెబుతూ తమ ఓటు జగన్‌బాబుకే అని గట్టిగా అరుస్తూ చెప్పడం పలువురిని ఆకట్టుకుంది.

అన్న మళ్లీ నీవే వస్తావ్...

బస్సుయాత్ర గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోకి చేరుకోగానే జిల్లా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ప్రతి పల్లెలో భారీ గజమాలతో జననేతకు స్వాగతం పలికారు. ఎక్కడికక్కడ భారీగా అభిమానులు రోడ్డుపైకి రావడంతో యాత్ర అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా నడిచింది. సత్తెనపల్లి- గుంటూరు రహదారి వెంబడి ఉన్న అడ్డరోడ్ల మీదకు సమీపంలోని గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు, రైతు కూలీలు వచ్చి తమ అభిమాన నేతకు సాదరస్వాగతం పలికారు.

భోజన విరామం లేకుండా యాత్ర ...

మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అడుగడుగునా అపూర్వ స్పందన వస్తుండటంతో అనుకున్న షెడ్యూల్ కన్నా సుమారు మూడు గంటలు ఆలస్యంగా సాగింది. పేరేచర్లకు యాత్ర 4 గంటలకు చేరుకోగా అక్కడి నుంచి నల్లపాడులో కాలేజీ సెంటర్‌కు చేరుకోవడానికి గంట సమయం పట్టింది. చల్లావారిపాలెం మీదుగా హౌసింగ్ బోర్డుకాలనీలో భోజన విరామం కోసం ఏర్పాటు చేసిన బస వద్దకు సాయంత్రం 5.50 గంటలకు చేరుకున్నారు. దీంతో భోజన విరామం తీసుకోకుండా యాత్ర కొనసాగించారు. చుట్టుగుంట సర్కిల్ మీదుగా ఏటుకూరు బైపాస్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు సీఎం చేరుకున్నారు. చుట్టుగుంట సర్కిల్‌లో భారీ క్రేన్లతో ఏర్పాటు చేసిన మిర్చి దండ చూపరులను ఆకట్టుకుంది. సుమారు 17 కిలోమీటర్ల మేర గుంటూరు నగర పరిసరాల్లో జరిగిన యాత్ర జనసంద్రంగా మారింది. జగన్నినాదంతో మారుమోగింది. దారికి ఇరువైపులా బారులు తీరి సంఘీభావం తెలిపారు.



సెల్ఫీ ఫ్లీజ్...జగన్‌తో మహిళ సెల్ఫీ

క్లుప్తంగా

టోఫెల్ పరీక్షతో విదేశీభాషపై అవగాహన


జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు



విద్యార్థినితో మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్లు

నరసరావుపేట రూరల్: విద్యార్థుల్లో విదేశీ భాషపై అవగాహన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు టోఫెల్ దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు వైఎస్ఆర్ అండ్ వైవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహిస్తున్న టోఫెల్ పరీక్షను ఆయన పరిశీలించారు. ఐఎఫ్‌బీ బోర్డ్స్ ద్వారా జరుగుతున్న టోఫెల్ పరీక్షల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులతో కలిసి భోజనాన్ని స్వీకరించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని, మెనూను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఐఎఫ్‌బీ కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు, ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్, ఉపాధ్యాయులు డి.వీరారెడ్డి, నాగప్రసాద్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో 510 అడుగుల నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 510.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకు 5,292, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 809.60 అడుగుల వద్ద ఉంది.

ఇంటర్ ఫలితాల్లో బాపట్ల విద్యార్థుల హవా

- సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు
- గురుకులాల్లో పెరిగిన ఉత్తీర్ణత
- సీనియర్ ఇంటర్‌లో 71 శాతం ఉత్తీర్ణత
- జూనియర్ ఇంటర్‌లో 61 శాతం..



జే వెంకటేశ్వర్లు



జీ మధురిమ



డీ అనిత



ఏ మానస

బాపట్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో బాపట్ల జిల్లా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జిల్లాలో మొదటి సంవత్సరంలో మొత్తం 8,230 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 5,010 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 61 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సీనియర్ ఇంటర్‌లో జిల్లాలో మొత్తం 7,995 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 5,709 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 71 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ఉత్తీర్ణతలో ప్రభుత్వ కళాశాలలు ముందంజ

జిల్లాలో మొత్తం 17 ప్రభుత్వ కళాశాలలు ఫలితాల్లో ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాయి. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో బాపట్ల డెఫ్ అండ్ డెమ్ జూనియర్ కళాశాల 96 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో చందోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల 64 శాతం సాధించింది. తృతీయ స్థానంలో నిలిచిన సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 61.73 శాతం ఉత్తీర్ణత సాధించింది.

సీనియర్ ఇంటర్‌లో వేమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో బాపట్ల డెఫ్ అండ్ డెమ్ జూనియర్ కళాశాల 84 శాతం ఉత్తీర్ణత సాధించింది. తృతీయ స్థానంలో నిలిచిన రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల 78.13 శాతం ఉత్తీర్ణత సాధించింది.

బాలికలదే పైచేయి

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినులే పైచేయి సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 988 మార్కులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థిని వడ్లమూడి శ్రీలక్ష్మి ప్రియ బాపట్లలో ప్రథమ స్థానంలో నిలిచారు.

బైపీసీలో సీనియర్ ఇంటర్‌లో 981 మార్కులు సాధించి బాపట్ల వీజీఆర్ఎం కళాశాల విద్యార్థిని ఓ.శ్రీలత బాపట్ల పట్టణంలో ప్రథమస్థానంలో నిలిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ఆయా కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

అద్దంకి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు విజయం ఢంకా మోగించారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శింగరకొండ సమీపంలోని గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ఎంపీసీ గ్రూప్‌లో జే వెంకటేశ్వర్లు 991/1000, ఒకేషనల్‌లో మధురిమ 984/1000 మార్కులు సాధించారు. శింగరకొండ గురుకులంలో ఎంపీసీలో డీ అనిత 944/1000 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. బైపీసీలో విద్యార్థినులు జే శ్రీహర్షిత, ఏ మానసలు 923/1000 మార్కులు సాధించారు. యద్దనపూడి జూనియర్ కాలేజీలో సీనియర్ బైపీసీలో డి. అమూల్య 969 మార్కులు సాధించింది.

అభివృద్ధి, సంక్షేమం జగనన్నకు రెండు కళ్లు

- చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ సతీమణి గీత, కుమార్తె సుధారాణి
- 9వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



కరపత్రాలు అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత, సుధారాణి

చీరాల అర్బన్: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీని మరోమారు గెలిపించాలని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కుమార్తె గోరంట్ల సుధారాణి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో వెంకటేష్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమాన్ని సృష్టించి పారదర్శకంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే నగదు జమ చేస్తున్న ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ మేలు చేకూరుస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. పారదర్శకంగా పాలన సాగించి పేదల పెన్నిధిగా జనం గుండెల్లో జగన్ కొలువుదీరాన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో మంచి జరిగిందో ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయన్నారు. చీరాల నియోజకవర్గంలో కనివినీ ఎరుగని రీతిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో నిలిచామన్నారు.

నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారికి మెరుగైన సేవలందించామన్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా సుపరిపాలన అందించామన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్‌లు ఎంతో కృషి చేశారన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి వారి సమస్యను పరిష్కరించారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి సీఎం జగన్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, గొర్రెముచ్చు సోని, గట్టు జగదీష్, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, క్లస్టర్-1 అధ్యక్షురాలు ఈసర్ల సుజాత, కో-ఆప్షన్ సభ్యురాలు కోడూరి నాగజ్యోతి, షేక్ ఫాతిమా, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వార్డు కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు, మహిళలు పాల్గొన్నారు.

‘అభివృద్ధిని చూసి అండగా నిలవండి’



సమావేశంలో మాట్లాడుతున్న యడం బాలాజీ

- పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ
- అడివీధిపాలెంలో ఆత్మీయ సమావేశానికి హాజరు

చినగంజాం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకొని పారదర్శక పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు పట్టం కట్టాలని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని మోటుపల్లి పంచాయతీ పరిధిలోని అడివీధిపాలెం గ్రామంలో ప్రజలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా మోటుపల్లి గ్రామంలోని రామాలయంలో కాపు నాయకులు, కాపు పెద్దలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వాల హయాంలో చూడని అభివృద్ధి సాకారం కావాలంటే రాబోయే ఎన్నికలలో తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజలందరి ఆశీర్వాదం తనకు ఉండాలని, ప్రతి ఒక్కరి సమస్యను తాను పరిష్కరిస్తానన్నారు. కార్యకర్తలకు అండగా ఉండి వారి గౌరవాన్ని కాపాడతానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబూరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, కడవకుదురు, మోటుపల్లి ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, నల్లమోపు సుబ్బారెడ్డి, జీవీ రామకృష్ణారెడ్డి, దైవాల రామకృష్ణారెడ్డి, సోపర్ల లక్ష్మణరెడ్డి, హేమంత్ రెడ్డి, పాకనాటి వెంకటరామయ్య, గ్రామ కాపులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

‘అద్దంకిలో గెలుపుతో చరిత్ర సృష్టిస్తా’



కొణిదెనలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- కొణిదెన పంచాయతీలో జోరుగా ఎన్నికల ప్రచారం

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి ముంగిటకు అందిస్తున్న సంక్షేమ పాలన పట్ల గ్రామాల్లో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కొణిదెన పంచాయతీలోని గంగపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలను జగనన్న అందించారన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా పని చేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు పేరు చెప్తే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు నమ్మి మోసపోవద్దన్నారు. జగనన్నకు, తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్, స్థానిక ఎమ్మెల్యే ఎల్లో మీడియాతో జత కట్టి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన అద్దంకిలో గెలిచి చరిత్ర సృష్టించి జగనన్నకు బహుమతిగా ఇస్తామన్నారు.

ఎన్నో సమస్యలకు పరిష్కారం

ఆరు నెలలుగా తాను, తన కుటుంబ సభ్యులు నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు చెప్పారు. తన గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్, అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్‌నొక్కి ఆశీర్వదించాలన్నారు. రెండు గ్రామాల్లోని ప్రజలు హనిమిరెడ్డికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మారం వెంకారెడ్డి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ సురేష్, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచ్యాల శ్రీనివాసరెడ్డి, కొణిదెన సర్పంచ్ కె. లేపాక్షి విష్ణు, స్థానిక నేతలు గుంజి ఆంజనేయులు, కుంచపు ఆంజనేయులు, షేక్ జాన్‌వలి, కొసనం సుబ్బారావు, మండలనేని వెంకటేశ్వర్లు, కటకం శెట్టి పెద్దబ్బాయి, ఎం రామాంజనేయులు, సామేలు, కోసనం జగదగ్ని పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు

- జిల్లా ఆర్డీవో రవీందర్
- అలసత్వం వహించిన ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు



చెరుకూరులో మంచి నీటి చెరువును పరిశీలిస్తున్న ఆర్డీవో రవీందర్

పర్చూరు (చినగంజాం): ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని బాపట్ల ఆర్డీవో జీ రవీందర్ ఆదేశించారు. పర్చూరు మండలంలో గతంలో చోటు చేసుకున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఆయన శుక్రవారం మండలంలోని పలు చెరువులు, ట్యాంకులను పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ సుబ్బయ్యతో కలిసి మండలంలోని చెరుకూరు, రమణాయపాలెం, పోతుకట్ల, వీరన్నపాలెం గ్రామాల్లోని మంచి నీటి చెరువులను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో ఆయన చెరువులను పర్యవేక్షించారు. చెరువులకు నీటిని నింపే క్రమపద్ధతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఫిల్టర్ బెడ్స్ సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. రమణాయపాలెం గ్రామంలో నీరు వృథాగా పోవటాన్ని ఆర్డీవో గమనించి అధికారులను నిలదీశారు. విధి నిర్వాహణలో అలసత్వం వహించిన గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆర్డీఓ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చెరుకూరు గ్రామ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు సాగర్ జలాలు

శావల్యాపురం: మండలంలోని పోట్లూరు శివారు గ్రామం అద్దంకి బ్రాంచ్ కెనాల్‌ను ఎన్నెస్పీ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఈఈ రేపూడి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలో తాగునీటి అవసరాల నిమిత్తం సాగర్ జలాలు విడుదల చేశామన్నారు. ఈనెల 15 వరకు ఏబీసీ కెనాల్ పరిధిలో అన్నీ మేజరు కాల్వలను మూసివేసి ప్రకాశం జిల్లా వరకు సాగర్ జలాలు విడుదల చేస్తామన్నారు. అలాగే ఈనెల 16వ తేదీ నుంచి అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలో మంచినీటి చెరువులన్నీ పూర్తి స్థాయిలో నింపేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తామన్నారు. ఈనెల 22 వరకు సాగర్ జలాలు విడుదల అవుతాయని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్నెస్పీ అధికారులు పర్యవేక్షణలో నూరు శాతం మంచినీటి చెరువులు వాగులు కుంటల తదితరవన్నీ నింపాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా అధికారులు బాధ్యత వహించాలన్నారు. అక్రమ మార్గంలో సాగర్ జలాలను వినియోగిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఇందుకుగాను నరసరావుపేట డీఎస్పీ వత్సవాయి సత్యనారాయణ వర్మతో ఫోనులో మాట్లాడి సహకారం అందించాలని కోరారు. తాగునీటి అవసరాల కోసం మాత్రమే సాగర్ జలాలు విడుదల చేశామని ఇతర అవసరాలకు వినియోగించరాదన్నారు. అనంతరం 13వ మైలురాయి వద్ద సాగర్ జలాలు సామర్థ్యం పరిశీలించారు. ఆయనతో పాటు ఏఈఈ పోట్లూరి లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మూఢవత్ ఆకాష్, ఎన్నెస్పీ అధికారులు నందకిషోరు తదితరులు ఉన్నారు.

శతశాతం పోలింగ్ నమోదుపై దృష్టి

- డీఆర్‌డీఏ పీడీ, నోడల్ అధికారి పిచ్చిరెడ్డి
- జిల్లాలో 25 మండలాల్లో మోడల్ పోలింగ్ స్టేషన్లు
- స్వీప్ కార్యక్రమంపై మహిళా సంఘాలకు అవగాహన



చినగంజాంలో మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చినగంజాం: పోలింగ్ సమయంలో 90 శాతం పైగా ఓటింగ్ నమోదు చేయాలన్నదే కేంద్ర ఎన్నికల కమిషన్ లక్ష్యమని జిల్లా డీఆర్‌డీఏ పీడీ, నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చినగంజాంలోని పోలింగ్ స్టేషన్‌లో ఆయన డ్వాక్రా మహిళా సంఘాలకు ‘స్వీప్’ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆయన మహిళా సంఘాలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం మాట్లాడుతూ ఓటు వేయాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కు లేని వారు ఉంటే ఈ నెల 14వ తేదీ లోగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు రహస్యమైనదని పోలింగ్ బూత్ నుంచి బయటకి వచ్చిన తరువాత తాము ఓటు ఎవరికి వేశామన్న విషయం చెప్పరాదని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు సైతం ఈ విషయం తెలియకూడదన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. రాజకీయ పార్టీల వారు రకరకాల ప్రలోభాలు పెడుతుంటారని వాటికి లొంగకూడదని అన్నారు. నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువుల వంటివి ఇచ్చేందుకు ముందుకొస్తారని వివరించారు. ఏ రాజకీయ పార్టీకి ఓటు వేయడం ఇష్టం లేకుంటే నోటాకు ఓటు వేయాలని సూచించారు.

మోడల్ పోలింగ్ స్టేషన్లు ఉపయుక్తం

ఈవీఎంలలో ఓటు వేసే విధానానికి సంబంధించి తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో 25 మండలాల్లో మండలానికి ఒక మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక మహిళా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. డ్వాక్రా మహిళా సంఘాల వీఓఏలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని సీ విజిల్ యాప్ ద్వారా ఫోటో తీసి ఎన్నికల కమిషన్‌కు పంపే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, ఎంపీడీఓ యూబీ వరప్రసాద్, హౌసింగ్ డీఈ వెంకట్రావు, ఏఈ రాజశేఖర్, ఏపీఎం అంజిబాబు, సీసీలు శ్రీను, చిన్నారావు, శ్రీలక్ష్మి, వీఓఏలు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి తిరుగులేని విజయం

- వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ
- సిద్ధం సభా స్థలం వరకు బస్సు నడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపి...



బస్సులో కార్యకర్తలతో ప్రయాణించిన అంబటి మురళీకృష్ణ



బస్సు నడుపుతున్న అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తిరుగులేని విజయం సాధించడం ఖాయమని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఏటుకూరు బైపాస్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్న మేమంతా సిద్ధం సభకు అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సులు, కార్లలో భారీగా తరలివెళ్లారు. ఆయన పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సభా స్థలం వరకు బస్సు నడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. నియోజకవర్గం నుంచి 200 బస్సులు, 150 కార్లు, వెయ్యి బైకులతో సభకు తరలివెళ్లారు. ఈసందర్భంగా అంబటి మాట్లాడుతూ సీఎం సభకు ప్రజా స్పందన చూస్తుంటే, పొన్నూరులో వైఎస్సార్ సీపీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందనే విషయం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. నియోజకవర్గంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే నరేంద్ర హయాంలో పాతికేళ్ల పాలనలో జరగని అభివృద్ధిని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసి చూపిందని చెప్పారు. గతంలో ఎవరికీ సాధ్యంకాని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ అందించడంతో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని తెలిపారు.